Coromandel International Limited
Corporate Office: Olympia Terraces,
15B SP, SIDCO Industrial Estate, Guindy,
Chennai – 600 032, Tamilnadu, India.
CIN: L24120TG1961PLC000892
Tel: 91-44-42525300
E-mail: mail@coromandel.murugappa.com
Website: www.coromandel.biz

Ref. No: 2025-26/070

November 6, 2025

National Stock Exchange of India Limited
Exchange Plaza, 5th Floor,
Bandra-Kurla Complex,
Bandra (E), Mumbai 400 051
Symbol: COROMANDEL

BSE Limited,
Phiroze Jeejeebhoy Towers,
Dalal Street,
Mumbai 400 001.
Scrip Code: 506395

Dear Sir/Madam,

Sub : Intimation under Regulation 30 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 - Newspaper advertisement - Notice of Postal Ballot & E-Voting.

Ref : Our letter Ref. No: 2025-26/069 dated November 5, 2025

Pursuant to Regulation 30 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find enclosed copies of the advertisement pertaining to Notice of Postal Ballot & e-Voting as published in the newspapers viz., Business Standard (English) and Nava Telangana (Telugu) on November 6, 2025.

The abovementioned advertisements are also uploaded on and can be accessed from the Company's website at https://coromandel.biz/

Kindly take the above submission on record.

Thanking you,

Yours truly,
For **Coromandel International Limited**

B. SHANMUGASUNDARAM
Digitally signed by B. SHANMUGASUNDARAM
Date: 2025.11.06 16:32:29 +05'30'

B. Shanmugasundaram
Company Secretary & Compliance Officer

Encl. a/a:

Coromandel

murugappa

COROMANDEL INTERNATIONAL LIMITED

Regd. Office: "Coromandel House", 1-2-10, Sardar Patel Road, Secunderabad – 500 003, Telangana
Email ID: investorsgrievance@coromandel.murugappa.com, **Website:** www.coromandel.biz
CIN: L24120TG1961PLC000892, **Phone Nos.:** 040-66997300 / 7500

NOTICE OF POSTAL BALLOT

[Pursuant to the provisions of Sections 108 and 110 of the Companies Act, 2013 read with Rules 20 and 22 of the Companies (Management and Administration) Rules, 2014, as amended]

Notice is hereby given to the Members that the Company has, on Wednesday, November 5, 2025, issued Postal Ballot Notice to members pursuant to Section 110 of the Companies Act, 2013 ("the Act"), in relation to the Ordinary and Special Resolution as contained in the Postal Ballot Notice dated October 30, 2025, in electronic mode to the members, whose e-mail IDs are registered with the Company or the Depository Participants.

The Company has offered an e-voting facility for voting in accordance with the Companies (Management and Administration) Rules, 2014 and circular issued thereon by MCA and Secretarial Standards on General Meetings (SS-2) and Regulation 44 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The Company has engaged the services of National Securities and Depository Limited for this purpose. The Board of Directors of the Company has appointed M/s. R. Sridharan & Associates, (FCS No 4775, CP No.3239), Practicing Company Secretaries, as the Scrutinizer for conducting the postal ballot through the e-voting process in a fair and transparent manner.

The Notice of the Postal Ballot is available on the website of the company at www.coromandel.biz Website of the Stock Exchanges i.e. BSE Limited and National Stock Exchange Limited at www.bseindia.com and www.nseindia.com respectively and website of the NSDL www.evoting.nsdl.com

Members are therefore requested to carefully read the instructions for e-voting and note the following:

Sr. No.	Particulars	Description	Type of Resolution
1	Statement of special business to be transacted by postal ballot with voting by electronic means	1. Re-appointment of Mr. Arun Alagappan as Whole-time Director, designated as Executive Chairman of the Company	**Ordinary**
		2. To consider and approve providing loans under Section 185 of the Companies Act, 2013.	**Special**
2	Cut-off date for determining eligibility of shareholders for voting through electronic means	Friday, October 31, 2025	
3	Date of completion of dispatch of Notice	Wednesday, November 5, 2025	
4	Date of commencement of remote e-Voting	9.00 AM IST on Thursday, November 6, 2025	
5	Date of end of e-voting. E-voting will not be allowed beyond the said date.	5.00 PM IST on Friday, December 5, 2025	
6	Day, date and venue of declaration of results and the link of the website where such results will be displayed.	On or before Tuesday, December 9, 2025, at the Company's Registered office "Coromandel House", 1-2-10, Sardar Patel Road, Secunderabad – 500 003 and on the Company's website www.coromandel.biz	
7	Website details of the Company/ Agency where the Notice of the postal ballot is displayed	www.coromandel.biz and www.nsdl.evoting.com	
8	Contact details of the persons responsible to address the grievances connected with e-voting	Ms. Prajakta Pawle at evoting@nsdl.com Contact number: 022 6948 9498 In case of any queries, the shareholder, may refer the Frequently Asked Questions (FAQs) for Shareholders and e-voting user manual for Shareholders available at the download section of www.evoting.nsdl.com	

Any Member who is not a member as on the cut-off date should treat the postal ballot for information purpose only. Shareholders holding shares in electronic form and who have not updated their e-mail details are requested to register / update the details in their account, as per the process advised by their Depository participants.

By Order of the Board
For **Coromandel International Limited**
B Shanmugasundaram
Company Secretary & Compliance Officer

Place : Chennai
Date : November 5, 2025

పత్తిసంచులు తడిచిన ఘటనపై విచారణకు మంత్రి ఆదేశం

వరంగల్ మార్కెట్‌లో 59 బస్తాలు తడిచాయని నివేదిక అందజేసిన అధికారులు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో నాలుగో చేసిన కురిసిన భారీ వర్షం కారణంగా పత్తి సంచులు తడిచిన ఘటనపై విచారణ జరిపించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ భాయి సూచనలతో రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ విచారణ నిర్వహించారు. విచారణలో 7329 బస్తాల పత్తి మార్కెట్‌లో ఉండగా.. 59 బస్తాలు మాత్రమే తడిసినట్టు విచారణలో తేలింది. తడిసిన పత్తిని సిబ్బంది సహాయంతో ఆరబెట్టి అదే రోజున కొనుగోలు చేశారని, రైతులకు ఆర్థిక నష్టం జరగలేదని రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ నివేదిక పంపారు.

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గూండాగిరి

బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గూండాగిరి చేస్తున్నదని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు. ఓటర్లను బెదిరించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఓటర్లను భయపెట్టలేదని చెప్పారు. బోరబండలో కాంగ్రెస్ వేధింపులు తట్టుకోలేక సర్దార్ అనే బీఆర్‌ఎస్ కార్యకర్త ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. వ్యాపారాలు ఉన్న బీఆర్‌ఎస్ నేతలను బెదిరిస్తున్నారనీ, కాంగ్రెస్ అధికార దుర్వినియోగం చేస్తోందని అన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్త రియాజ్ ఇల్లు కూలగొట్టి దాడి చేశారని వివరించారు. నియోజ్యకవర్గంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం చేస్తే వారిపై దాడి చేశారని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ స్వయంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఆయన సీఎం రేవంత్‌రెడ్డిని అనుసరిస్తున్నారని చెప్పారు. నేర చరిత్ర ఉన్న నవీన్ యాదవ్ తమ్ముడు చీఫ్ ఎలక్షన్ ఏజెంట్‌గా ఎలా ఉంటారని ప్రశ్నించారు. బీహార్‌లో మిగిలిన 30 వేల కుక్కర్లను పంచడానికి ఓ మంత్రి ప్రయత్నిస్తున్నారని అన్నారు. అధికారులు, పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, చాడ కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో బీఆర్‌ఎస్ విలీనం తథ్యం

జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టేందుకు కుట్ర : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీలో బీఆర్‌ఎస్ విలీనం తథ్యమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు బుధవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనార్టీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తిని తెలంగాణలోనూ కొనసాగిస్తున్నామని సీఎం అన్నారు. "బీఆర్‌ఎస్‌ను బీజేపీకి తాకట్టు పెట్టారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోంది. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలైనా స్పందించలేదు. ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదు. బీజేపీ, గులాబీ పార్టీల మధ్య ఒప్పందం లేకుంటే ఎందుకు అనుమతివ్వరు? ఆ పార్టీ బీజేపీలో విలీనమవుతుందనే విషయం గతంలోనే కవిత చెప్పారు. రెండు పార్టీలు కుమ్మక్కై జూబ్లీహిల్స్‌లో ఓటర్లను గందరగోళానికి గురి చేస్తున్నారు" అని సీఎం విమర్శలు గుప్పించారు. ప్రజలు తిరస్కరించినా బీఆర్‌ఎస్ అబద్ధపు ప్రచారాలు మానలేదని ఎద్దేవా చేశారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు తమ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా పాస్టర్లు సీఎంకు తెలిపారు.

టీ-హబ్ స్థాపనతో స్టార్టప్ రాజధానిగా హైదరాబాద్

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీ-హబ్ స్థాపనతో స్టార్టప్ రాజధానిగా హైదరాబాద్ ఎదిగిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌ను దేశానికే స్టార్టప్ రాజధాని టీ-హబ్ మార్చిందని పేర్కొన్నారు. టీ-హబ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన బుధవారం ట్వీట్ చేశారు. టీ-హబ్ ఏర్పాటు ఐటీ శాఖ మంత్రిగా తాను చేసిన ఇష్టమైన కార్యక్రమాల్లో ఒకటి అని తెలిపారు. టీ-హబ్ వల్ల భారతదేశంలోని స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో అగ్రగామిగా తెలంగాణ ఎదగడానికి పునాది వేసిందని గుర్తు చేశారు. కేసీఆర్ దూరదృష్టి గల నాయకత్వంలో, తాము ఒక సమగ్రమైన ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించామనీ, ఇది హైదరాబాద్‌ను భారతదేశపు స్టార్టప్ రాజధానిగా మార్చిందని వివరించారు. టీ-హబ్ తర్వాత వీ-హబ్, టీ-వర్క్స్, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) వంటి సంస్థలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక చిన్న ఇంక్యుబేటర్‌గా ప్రారంభమై, ప్రస్తుత స్థాయికి టీ-హబ్ ఎదగడం ఒక గొప్ప ప్రయాణమని పేర్కొన్నారు. గత దశాబ్దంలో టీ-హబ్ సాధించిన విజయం ఐటీ మంత్రిగా తనకు అత్యంత గర్వించదగిన క్షణాల్లో ఒకటని తెలిపారు. అనేక ఆవిష్కరణలను నడిపిస్తూ, వందలాది టెక్ స్టార్టప్‌లు వాటి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి స్ఫూర్తిని, బలాన్ని ఇస్తున్న టీ-హబ్‌ను, దాని ప్రస్థానాన్ని ఆయన అభినందించారు.

సబ మహీన్‌ను అభినందించిన కేటీఆర్

18 కరాటే పోటీల్లో పాల్గొన్న హైదరాబాద్ పాత బస్తీ కిషన్‌బాగ్‌కు చెందిన 12 ఏండ్ల సబ మహీన్‌ను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. మహారాష్ట్ర, రాజస్థాన్ లో నిర్వహించిన కరాటే పోటీలో పాల్గొని ఆమె బంగారు పతకాలను సాధించారు. భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో ఆడాలని ఆయన ఆకాంక్షించారు. ఆమెకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. డిసెంబర్‌లో దుబాయ్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ స్పోర్ట్స్ చైర్మెన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కేటీఆర్‌ను కలవడం గర్వంగా ఉందని కరాటే క్రీడాకారిణి సబ మహీన్ అన్నారు.

ముస్లింలను మోసం చేస్తున్న కాంగ్రెస్

బీఆర్‌ఎస్ మైనార్టీ నేత ముఖీబ్ చాందా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముస్లింలు ఓట్లు వేయబోరని భావించి అజహరుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని బీఆర్‌ఎస్ మైనార్టీ నేత ముఖీబ్ చాందా అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ స్కూల్‌లో చదివానని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డిని ముస్లింలు ఎందుకు నమ్మాలని ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోరబండలో కబరస్తాన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఏడాది దాటిందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో మూడు కబరస్తాన్‌లను తొలగించారని వివరించారు. బీజేపీతో రేవంత్‌రెడ్డి దోస్తీ చేస్తున్నారని ఆరోపించారు. హైడ్రాతో ముస్లింల ఇండ్లను కూలుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ముస్లింలు రేవంత్ రెడ్డిని నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ నేతలు మసిముల్లా ఖాన్, ఆజంఅలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ఉంటేనే ముస్లింలు ఉన్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 1400 ఏండ్ల క్రితం ఇస్లాం పుడితే కాంగ్రెస్ పుట్టి 140 ఏండ్లు మాత్రమే అయ్యిందని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి ముస్లింలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజా సింగ్ ముస్లింలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్,బీజేపీ ఒక్కటే అన్న అభిప్రాయం కలుగుతోందన్నారు.